# గోదల్ టు శ్రీశైలం

- గువ్వల గెలుపే లక్ష్యంగా బీఆర్‌ఎస్ నేతల సైకిల్ యాత్ర
- ప్రారంభించిన ప్రభుత్వ విప్, అచ్చంపేట ఎమ్మెల్యే గువ్వల బాలరాజు



విప్ గువ్వల బాలరాజు భారీ మెజార్టీతో గెలువాలని శ్రీశైలంకు చేపట్టిన సైకిల్ యాత్ర

అచ్చంపేట/బల్మూర్,అక్టోబర్ 12 : బల్మూర్ మండలంలోని గోదల్ గ్రామానికి చెందిన బీఆర్‌ఎస్ నాయకులు జగదీశ్వర్‌రెడ్డి, రాజేశ్వర్‌రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న సైకిల్ యాత్రను గురువారం ప్రభుత్వ విప్ గువ్వల బాలరాజు ప్రారంభించారు. రానున్న ఎన్నికల్లో అచ్చంపేట నియోజకవర్గ జీబీఆర్‌ఎస్ అభ్యర్థి గువ్వల బాలరాజు భారీ మెజార్టీతో గెలుపొందాలని కోరుతూ బీఆర్‌ఎస్ నాయకులు జగదీశ్వర్‌రెడ్డి, రాజేశ్వర్‌రెడ్డి గోదల్ గ్రామం నుంచి శ్రీశైలం భ్రమరాంబిక అమ్మవారి ఆశీర్వాదం పొందడానికి సైకిల్ యాత్ర చేపట్టారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ నాయకులు రుక్మారెడ్డి, చుక్కారెడ్డి, రాజేశ్వర్‌రెడ్డి, ప్రతాప్‌రెడ్డి, భూషన్న, అంకులయ్య, ఎర్రన్న, చందు, మనోహర్, భాస్కర్‌తోపాటు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## అచ్చంపేట అభివృద్ధి గువ్వలకే సాధ్యం

ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే గువ్వల బాలరాజు భారీ మెజార్టీలో గెలువాలని బల్మూర్ మండలం గోదల్ గ్రామానికి చెందిన బీఆర్‌ఎస్ నేత జగదీశ్వర్‌రెడ్డి(పీజేఆర్) శ్రీశైలం వరకు చేపట్టిన సైకిల్ యాత్ర గురువారం సాయంత్రానికి అచ్చంపేటకు చేరింది. పీజేఆర్ తన అనుచరులతో కలిసి శ్రీశైలంకు చేరుకొని శ్రీశైలం మల్లికార్జున స్వామివార్లకు ప్రత్యేక పూజలు నిర్వహించనున్నారు. శుక్రవారం సాయంత్రం వరకు శ్రీశైలంకు చేరుకోనున్నారు. అచ్చంపేటకు చేరిన సైకిల్‌యాత్రకు స్థానిక నేతలు కలిసి స్వాగతం పలికారు. అనంతరం బీఆర్‌ఎస్ నేత పీజేఆర్ మాట్లాడుతూ ప్రజల మనిషి నిస్వార్థపరుడు, నిత్యం పేదల కోసమే ఆలోచించే మంచి వ్యక్తిత్వం కల్గిన ఎమ్మెల్యే గువ్వల బాలరాజు భారీ మెజార్టీతో గెలువాలని కోరుతూ సైకిల్ యాత్ర ప్రారంభించినట్లు తెలిపారు. అచ్చంపేట అభివృద్ధి జరుగాలంటే గువ్వల ఉంటేనే సాధ్యమన్నారు. కాంగ్రెస్ పాలన వస్తే అవినీతి, దోపిడీ పెరుగుతుందన్నారు. అచ్చంపేట సస్యశ్యామలం కావాలంటే ప్రతి గుంటకు సాగునీరు అందాలంటే గువ్వలను గెలిపించుకోవాల్సి అవసరం అందరిపై ఉందన్నారు. ఆయన వెంట బీఆర్‌ఎస్ నాయకులు పాల్గొన్నారు.



శిక్షణ కార్యక్రమంలో మాట్లాడుతున్న ఎన్నికల అధికారి, కలెక్టర్ ఉదయ్‌కుమార్

## ఎన్నికల విధులను పకడ్బందీగా నిర్వహించాలి

- వీవీప్యాట్, ఈవీఎంలపై పూర్తిస్థాయి అవగాహనతో ఉండాలి
- జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ఉదయ్‌కుమార్

నాగర్‌కర్నూల్, అక్టోబర్ 12 : నవంబర్ 30వ తేదీన జరుగనున్న శాసనసభ సాధారణ ఎన్నికల్లో భాగంగా, ఎన్నికల విధులను నిర్వహించే ఎన్నికల అధికారులు తమ విధులను పకడ్బందీగా, నిష్పక్షపాతంగా నిర్వహించాలని, జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్ ఉదయ్‌కుమార్ అన్నారు. గురువారం జిల్లా సమీకృత కార్యాలయ ఎల్ఐసీ వీడియో కాన్ఫరెన్స్ సమావేశ మందిరంలో అసెంబ్లీ నియోజకవర్గాల మాస్టర్ ట్రైనర్స్‌కు కొనసాగుతున్న శిక్షణ తరగతులకు కలెక్టర్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన ఎన్నికల అధికారులకు ఈవీఎం, వీవీ ప్యాట్‌ల గురించి ఇస్తున్న శిక్షణ గురించి పలు ప్రశ్నలను వేసి, వారి ద్వారా వచ్చిన సమాధానాలను విని సంతృప్తి వ్యక్తం చేశారు. వీవీ ప్యాట్‌లపై ఏమైనా సందేహాలు ఉన్నట్లైతే శిక్షణ తరగతుల్లో నివృత్తి చేసుకోవాలని సూచించారు. వీఎంలు, వీవీ ప్యాట్‌లపై పూర్తిస్థాయిలో అవగాహన కలిగి ఉండాలన్నారు. ఎన్నికల ప్రారంభానికి ముందు మాక్ పోలింగ్ నిర్వహించేందుకు ముందు ఈవీఎం, వీవీ ప్యాట్‌లను పూర్తి సెటప్‌ను చేసుకున్న తర్వాతనే ప్రారంభించాలన్నారు. డిక్లరేషన్ పనులు పూర్తి చేసుకుని 17(సీ) ఫారాన్ని సరిగా చూసుకోవాలని సచించారు. ఈవీఎంలు, వీవీ ప్యాట్‌లు సీల్స్ డ్యామేజ్ కాకుండా చూసుకోవాలన్నారు. మాక్ పోల్ నిర్వహించే సమయంలో వీవీ ప్యాట్‌లు రీప్లేస్ చేయాల్సి వస్తే, తిరిగి మాక్ పోల్ నిర్వహించాల్సిన అవసరం లేదని ఎన్నికల శిక్షకులకు సూచించారు. ఎన్నికల నిర్వహణ కోసం ఎన్నికల అధికారులను పూర్తిస్థాయిలో సర్వసన్నద్ధం చేయాలన్నారు. ఈసారి ఎన్నికల అధికారులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని సౌకర్యాలను కల్పించడం జరుగుతోందన్నారు. శిక్షణలో భాగంగా ఎన్నికల మాస్టర్ ట్రైనర్లు ఎన్నికల అధికారులకు ఈవీఎం, వీవీ ప్యాట్‌ల గురించి ఏవిధంగా వాడాలి, ఎలా సీల్ వేయాలి అనే దాని గురించి పూర్తిగా అవగాహన కల్పించారు. ఈవీఎంల యంత్రాల నిర్వహణపై పూర్తిస్థాయిలో అవగాహన కలిగి ఉండి పీవోలను సైతం ఎన్నికలకు సిద్ధం చేయాలని ఆదేశించారు. శిక్షణ తరగతుల్లో అదనపు కలెక్టర్ కుమార్‌దీపిక, శిక్షణ నోడల్ అధికారి నర్సింగరావు, జిల్లాస్థాయి మాస్టర్ ట్రైనర్స్ చంద్రశేఖరరావు, రాజశేఖర్‌రావు, బాలరాజు, నాగర్‌కర్నూల్, అచ్చంపేట, కొల్లాపూర్ అసెంబ్లీ నియోజకవర్గాల స్థాయి మాస్టర్ ట్రైనర్స్ పాల్గొన్నారు.

## మళ్లీ వచ్చేది బీఆర్‌ఎస్ ప్రభుత్వమే..

అచ్చంపేట, అక్టోబర్ 12 : తెలంగాణలో మళ్లీ వచ్చేది బీఆర్‌ఎస్ ప్రభుత్వమేనని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే, డాక్టర్ గువ్వల బాలరాజు అన్నారు. గురువారం మండలంలోని పోలిశెట్టిపల్లి గ్రామ సమీపంలో ఏర్పాటు చేసిన బల్మూర్ మండల ముఖ్య కార్యకర్తల సమావేశంలో పాల్గొని ప్రసంగించారు. తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావం తర్వాత అసాధ్యమైన రాష్ట్ర అభివృద్ధిని సుసాధ్యం చేసి సాధించిన ఘనత మన ముఖ్యమంత్రి చంద్రశేఖర రావు గారిదని, రైతుల కోసం ఈ సంవత్సరం రూ.19వేల కోట్లు రుణమాఫీ చేశారని పేర్కొన్నారు. 2014లో 63 ఎమ్మెల్యే సీట్లు సాధించామని, అదే 2018లో 88 సీట్లు, ఇప్పుడు జరగబోయే ఎన్నికల్లో 100 సీట్లు గెలిచి మూడోసారి విజయఢంకా మోగిస్తామని ప్రకటించారు. దేశంలో ఏ రాష్ట్రంలో చెయ్యని అభివృద్ధి, మన రాష్ట్రంలోనే జరుగుతుందన్నారు. ప్రతి ఇంటికీ సంక్షేమ పథకాలను అందిస్తున్నామని, ప్రజా సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యమన్నారు. మన ప్రాంతంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు అభివృద్ధి చేయలేదని, వారు దోచుకోవడానికే ఐదు సంవత్సరాలు పట్టిందని ఆయన విమర్శించారు. అనంతరం తాలూకా అధ్యక్షుడిగా కొండనాగుల గ్రామానికి చెందిన కుంభం నారాయణగౌడ్‌ను ప్రకటించారు. కార్యక్రమంలో ఎంపీపీ శ్రీమతి వేనేపల్లి అరుణ, పీఏసీసీఎస్ చైర్మన్ జబ్బు నర్సయ్యయాదవ్, మండల పార్టీ అధ్యక్షుడు తిర్పతయ్య, రైతు బంధు సమితి మండల అధ్యక్షుడు బండపల్లి వెంకటయ్య, మాజీ ఎంపీపీ కరుణాకర్‌రావు, మండల సర్పంచులు సంఘం అధ్యక్షుడు శివశంకర్, నాయకులు గోపాల్‌నాయక్, చుక్కారెడ్డి, చంద్రమోహన్ యాదవ్, ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



బల్మూర్ సమావేశంలో మాట్లాడుతున్న ప్రభుత్వ విప్,ఎమ్మెల్యే గువ్వల బాలరాజు

## బీఆర్‌ఎస్‌లో చేరిన కాంగ్రెస్ నాయకులు

అచ్చంపేటరూరల్, అక్టోబర్12 : మండలంలోని పుల్జాలలో బుధవారం రాత్రి 20 మంది కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు బీఆర్‌ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ డీసీసీ అధ్యక్షుడు, అచ్చంపేట ఇన్‌చార్జి డాక్టర్ వంశీకృష్ణ వ్యవహర శైలి నచ్చక కాంగ్రెస్‌ను వీడి బీఆర్‌ఎస్‌లో చేరతున్నట్లు ప్రకటించారు. వీరికి ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే గువ్వల బాలరాజు గులాబీ కండువాలు కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ నాయకులు రామచారి, నాగరాజు, శివ, శ్రీరాములు తదితరులు పాల్గొన్నారు.



ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి సమక్షంలో బీఆర్‌ఎస్‌లో చేరుతున్న వివిధ పార్టీల నేతలు

## బీఆర్‌ఎస్ గెలుపునకు కృషి చేయాలి : లక్ష్మారెడ్డి

ఊర్కొండ, అక్టోబర్ 12 : బీఆర్‌ఎస్ గెలుపునకు ప్రతి కార్యకర్త అంకిత భావంతో పనిచేయాలని జడ్చర్ల ఎమ్మెల్యే డాక్టర్ లక్ష్మారెడ్డి పిలుపునిచ్చారు. గురువారం మండలకేంద్రంలోని పీవీ గార్డెన్‌లో మండల ముఖ్యనాయకులు, కార్యకర్తల సమావేశం నిర్వహించగా సుమారు 400మంది హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఈనెల 18న జడ్చర్లలో నిర్వహించే సీఎం కేసీఆర్ సభకు ప్రతి గ్రామం నుంచి నాయకులు, కార్యకర్తలు ప్రజలను తరలించి కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కోరారు.

### బీఆర్‌ఎస్‌లో చేరిన కాంగ్రెస్, బీజేపీ నేతలు

ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి సమక్షంలో బొమ్మరాజు పల్లి, నర్సంపల్లి, గుడిగాన్‌పల్లిల నుంచి 100 మంది కాంగ్రెస్, బీజేపీలకు చెందిన నాయకులు, కార్యకర్తలు బీఆర్‌ఎస్‌లో చేరారు. కార్యక్రమంలో జెడ్పీ చైర్‌పర్సన్ శాంతకుమారి, ఎంపీపీ రాధాజంగయ్య, జిల్లా కబడ్డీ, కరాటే చైర్మన్‌గా ముచ్చర్ల జనార్దన్‌రెడ్డి, వైస్‌ఎంపీపీ అరుణ్‌కుమార్‌రెడ్డి, పార్టీ మండల అధ్యక్షుడు వీరారెడ్డి, మాజీ అధ్యక్షుడు గిరినాయక్‌తోపాటు సర్పంచులు, ఎంపీటీసీలు ఉన్నారు.

## కర్నెతండా లిఫ్టు పంపులు సిద్ధం

- మధ్యప్రదేశ్‌లోని భోపాల్ లో మోటర్లను పరిశీలించిన ఇరిగేషన్ అధికారులు



మోటర్లను పరిశీలిస్తున్న ఇరిగేషన్ అధికారులు

ఖిల్లాఘణపురం, అక్టోబర్ 12 : మండలంలోని కర్నెతండాలో నూతనంగా నిర్మి స్తున్న కర్నెతండా ఎత్తిపోతల పథకం పూర్తవుతున్న సందర్భంగా ఇరిగేషన్ అధికారులు మోటర్ల ఏర్పాటులో నిమగ్నమయ్యారు. అందుకు గానూ మధ్యప్రదేశ్‌లోని బోఫాల్‌లో కిర్లోస్కర్ కంపెనీ తయారుచేసిన కర్నెతండా ఎత్తిపోతల మోటర్లను ఇరిగేషన్ ఈఈ మధుసూదన్‌రావు, డీఈలు సత్యానారాయణగౌడ్, నరేందర్‌రెడ్డి, ఏఈలు భరత్ కుమార్, నరేశ్‌గౌడ్, తూడీ ఇఫ్రా కంపెనీ ఎండీ శ్రీనివాస్‌రెడ్డి పరిశీలించా రు. ఈ సందర్భంగా వారు మాట్లాడు తూ త్వరలోనే మోటర్ల బిగింపు ప్ర క్రియ ప్రారంభమవుతుందని, ఒక్కో మోటర్ 100హెచ్‌పీ సామర్థ్యం గల రెండు మోటర్లను బిగించనున్నట్లు తెలిపారు. అదేవిధంగా బోఫాల్‌లోని పంపులు సిద్ధం అవుతున్నాయన్నారు. రూ.76.19కోట్లతో నిర్మించనున్న కర్నెతండా నిర్మాణ పనులు చివరి దశలో ఉన్నాయన్నారు. అనుకున్న లక్ష్యానికి అనుగుణంగా కర్నెతండా లిఫ్టు పనులు పూర్తిచేసి త్వరలోనే ప్రారంభించనున్నట్లు తెలిపారు. కర్నెతండా లిఫ్టు పనులు పూర్తయితే 550అడుగుల ఎత్తు ప్రాంతంలో ఉన్న గిరిజన ఆవాసాలకు సాగు, తాగునీరు పుష్కలంగా అందుతుందన్నారు. 4500ఎకరాలకు సాగునీరు అందు తుందన్నారు. లిఫ్టు పూర్తయితే నియోజకవర్గంలోని వివిధ గ్రామాలతోపాటు 16 గిరిజన తండాలకు ప్రయోజనం చేకూరనుందన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న జెడ్పీ చైర్‌పర్సన్ శాంతకుమారి

## ప్రజాసమస్యలపై అధికారులు దృష్టి పెట్టాలి

- జెడ్పీ చైర్ పర్సన్ శాంతకుమారి
- ఎన్నికల కోడ్ ఉన్నందున చేయని తీర్మానాలు

నాగర్‌కర్నూల్, అక్టోబర్ 12 : అత్యవసర ప్రజా సమస్యలపై జిల్లా అధికారులు దృష్టి పెట్టి పరిష్కరించాల్సిన అవసరం ఉందని జెడ్పీ చైర్‌పర్సన్ శాంతకుమారి పేర్కొన్నారు. ఆమె అధ్యక్షతన జిల్లా ప్రజా పరిషత్ సర్వసభ్య సమావేశం గురువారం నాగర్‌కర్నూల్‌లోని ఎస్‌జేఆర్ ఫంక్షన్‌హాల్‌లో నిర్వహించారు. ఎన్నికల ప్రవర్తన నియమావళి అందుబాటులో ఉన్నందున సర్వసభ సమావేశంలో ఎలాంటి తీర్మానాలు ప్రవేశ పెట్టలేదు. ప్రజలకు అత్యవసర శాఖలపైన సభ్యుల సూచనలపై చర్చించి, ప్రభుత్వానికి నివేదికలను పంపనున్నట్లు జెడ్పీ చైర్‌పర్సన్ తెలిపారు. జిల్లా వైద్య ఆరోగ్య, జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ, జిల్లా పౌర సరఫరాల, పరిశ్రమలు, మిషన్ భగీరథ ఆర్‌డబ్ల్యూఎస్, ఇరిగేషన్, కల్వకుర్తి లిఫ్ట్ ఇరిగేషన్, పాలమూరు–రంగారెడ్డి, చెన్నకేశవ, ఉమామహేశ్వర, మహిళా శిశు సంక్షేమ శాఖల సమస్యలపై సమీక్షించారు. ఈ సందర్భంగా జెడ్పీ సీఈవో ఉష మాట్లాడుతూ అసెంబ్లీ ఎన్నికల కోడ్ అమలులో ఉన్నందున సభ్యులు ఎవరు కూడా పార్టీలు, ప్రభుత్వ కార్యక్రమాలు తదితరవాటిపై దూషణలు, చేసుకోకూడదని సూచించారు. సమావేశంలో జెడ్పీ వైస్ చైర్మన్ బాలాజీ సింగ్, ఉమ్మడి జిల్లా డీసీఎంఎస్ ప్రభాకర్‌రెడ్డి, జెడ్పీటీసీలు శ్రీశైలం, దయాకర్‌రెడ్డి, రాంబాబు, అనురాధ, లక్ష్మమ్మ, కేవీఎన్ రెడ్డి, ప్రతాప్‌రెడ్డి, మంత్రియానాయక్, నేజమ్మ, గౌరమ్మ, భాగ్యమ్మ, రోహిణి, సుమిత్ర, రమాదేవి, ఎంపీపీలు కొమ్ము మధు, శ్రీనివాసులుతోపాటు వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.